DD9 వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, జనవరి 24, 2026

## పౌరులుగా మన బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి






# కరుడుగట్టిన డబ్బు పిశాచి

## ఖాకీ వనంలో అవినీతి "కోట"





- అక్రమాల "బాట"
- ఖాకీ చొక్కామాటున కాసుల వేట
- పేరుకే కానిస్టేబుల్
- ఆస్తులు చూస్తే "అదుర్స్"
- కోట్లల్లో ఆస్తులు... బినామీ వ్యాపారాలు
- అధునాతన భవనాలు.. ఫామ్ హౌస్ నిర్మాణాలు
- ఇసుక అక్రమాల్లో కీలకపాత్ర
- ప్రత్యేక నిఘా విభాగంలో విధులు
- చేసేవన్నీ అడ్డదారి పనులు
- కానిస్టేబుల్ స్థాయిలో ఇ న్ని కోట్ల ఆస్తులా..?
- ఉన్నతాధికారుల కనుసన్న ల్లోనే....
- కోట్లకు పడగలెత్తేసిన కానిస్టేబుల్
- బినామీ మాటను బరితెగింపు సంపాదన
- మధిరలో మామూలుగా లేదుగా మాయలోడు అరాచకం

*డి డి 9 వార్త హైదరాబాద్ నిఘా*

ఖాకీవనంలో కరుడు కట్టిన డబ్బు పిచాచి. అవినీతి అక్రమాలకు ఆయనో బ్రాండ్ అంబాసిడర్. కానిస్టేబుల్ స్థాయిలో ఉండి కనీవినీ ఎరుగని రీతిలో ఆస్తులు కూడగట్టుకున్న ఆయన బరితెగింపు చరిత్ర తీవ్ర చర్చకు దారితీస్తుంది. అతి సామాన్య కుటుంబం నుండి వచ్చి కళ్ళముందే కోట్ల ఆస్తులు వెనకేసుకుంటున్న ఓ సామాన్య కానిస్టేబుల్ తీరు సమాజానికి ఏ సంకేతాన్ని ఇస్తుందో తెలియదు కానీ పవిత్రమైన పోలీస్ శాఖకు మాత్రం మాయని మచ్చగా మిగిలింది అనడానికి ఈ కరప్షన్ కానిస్టేబుల్ నిదర్శనంగా నిలుస్తారు. పోలీసు ఉద్యోగిగా 20 ఏళ్ల విధి నిర్వహణ అనుభవం ఉన్న ఓ సామాన్యమైన ఉద్యోగి కోట్లు విలువ చేసే ఆస్తులు సంపాదించడం వెనక ఏ స్థాయిలో అవినీతి జరిగిందో అర్థం చేసుకోవచ్చు.

## విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యత

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- నగరంలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా పటిష్ట చర్యలు
- నిర్వాసితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు
- త్వరలో మరో 2500 ఇందిరమ్మ ఇండ్లు నగరంలో మంజూరు
- ఖమ్మం 4వ డివిజన్ నందు నిర్మించిన బాలాజీ నగర్ అర్బన్ పి.హెచ్.సి. భవనాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల



*డి డి 9 వార్త*

విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించిందని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

మంత్రివర్యులు, శుక్రవారం ఖమ్మం 4వ డివిజన్ బాలాజీ నగర్ లో 2 కోట్ల 43 లక్షలతో నిర్మించిన పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన భవనాన్ని, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రారంభించారు.



# ఖాకీ వనంలో కరుడుగట్టిన డబ్బు పిశాచి





ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం పరిధిలో ఓ పోలీస్ కానిస్టేబుల్ కోట్లకు పడగలెత్తుతున్న వ్యవహారం అక్కడ హాట్ టాపిక్ గా మారుతుంది. 20 ఏళ్ల సర్వీసులో ఒక సామాన్యమైన ఉద్యోగిగా ఉండి కోట్లాది రూపాయలు సంపాదించిన ఆయన వ్యవహారం ఆ నియోజకవర్గంలో పెద్ద దుమారాన్నే లేపుతుంది. పోలీస్ శాఖలో ఓ చిరు ఉద్యోగగా ఉండి కోట్లు గడించడం ఆయన పరంగా ఆయన కుటుంబ నేపథ్యం పరంగా ఓ రకంగా సక్సెస్ స్టోరీ అయినప్పటికీ కేవలం ప్రభుత్వ ఉద్యోగిగా ఆ స్థాయిలో ఆస్తులు వెనకేసుకోవడం వెనక మతలబేంటనేదే ఇక్కడ చర్చకు ఆస్కారం ఇచ్చింది. ఆ ఉద్యోగి అంత ఎత్తు ఎదగడానికి కారణం పవిత్రమైన పోలీస్ శాఖ పేరుతో చేసిన అడ్డదారి వ్యవహారాలే కారణమనే ఆరోపణలు వస్తున్నాయి. మధిర సబ్ డివిజన్ పరిధిలోని విధులు నిర్వహిస్తూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేసే వారిని అడ్డుపెట్టుకొని సెటిల్మెంట్ల పేరుతో ఆయన ప్రస్తుతం ఈ స్థాయిని అనుభవిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. మధిర పట్టణంలోని విలువైన స్థలాన్ని కొనుగోలు చేసి ఆ ఉద్యోగి నిర్మించిన అధునాతనమైన భవనాన్ని చూస్తే ఆయన ఆస్తులు ఏ స్థాయిలో ఎగబాకాయో అర్థం చేసుకోవచ్చు. బినామీల మాటన అనేక వ్యాపారాలు చేస్తున్న ఇతను తన ఆర్థిక ప్రగతిని గణనీయంగా పెంచుకుంటూ పోతున్నాడట. పెట్రోల్ బంక్ ఫామ్ హౌస్ ఇసుక వ్యాపారాల్లో సాగిస్తున్న అడ్డదారి వ్యవహారాలు కారణంగా ఆయన ఆస్తులు క్రమక్రమంగా పెరుగుతూ పోతున్నాయి. సొంత గ్రామంలో కనీసం ఎకరం భూమి కూడా లేని ఆయనకు ఉన్నపలంగా విలువైన భూములు పెట్రోల్ బంక్ బినామీ గేదెల ఫామ్ సీమ పందుల ఫామ్ ఎక్కడివనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. వ్యాపారాల పేరుతో లీజుకు తీసుకున్న భూములకు అదనంగా ప్రభుత్వ స్థలాన్ని సైతం ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టి తన అనైతిక దందాకు తిరుగే లేదని నిరూపిస్తున్నాడు. తన స్వగ్రామంలో ప్రధాన రహదారి పక్కనే ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి కొంతకాలం తర్వాత లక్షల్లో దాన్ని అమ్మి సొమ్ములు చేసుకున్న ఆయన అనేక దందాను అడిగే వారే కరువయ్యారు. మధిర ఎర్రుపాలెం మండలాల్లో తాను బినామీగా తన స్నేహితులతో ట్రాక్టర్లని ఏర్పాటు చేసి అక్రమంగా ఖమ్మం కేంద్రానికి నిత్యం ఇసుకను తరలిస్తున్న ఘనత కూడా ఈయనకే దక్కుతుంది.

కేవలం ఖాకీ చొక్కాని బూచిగా చూపించి అడ్డదారిలో బరితెగింపు సంపాదనకు తెగబడిన సదరు కానిస్టేబుల్ వ్యక్తిగతంగా విజయవంతమైన అవినీతిపరునిగా కీర్తి గడించినప్పటికీ పోలీస్ శాఖ మాత్రం చెడ్డ పేరు తెచ్చుకుందనే చెప్పాలి.. పోలీస్ శాఖ ఉన్నతాధికారుల కళ్ళముందే ఆ కానిస్టేబుల్ తన అవినీతి పునాదులను ఆస్తులను పెంచుకుంటూ పోతున్నా సరైన రీతిలో పట్టించుకున్న పరిస్థితులు లేవనేది ఇక్కడ స్పష్టం అవుతుంది. అయితే కానిస్టేబుల్ అపరిమితమైన అనూహ్యమైన ఆర్థికపరమైన ఎదుగుదలపై ప్రజల్లో మాత్రం తీవ్రమైన చర్చలు నిరసనలు ఉన్నాయి. అన్ని కోట్ల ఆస్తులను సంపాదించే క్రమంలో సదరు పోలీసు ఉద్యోగి ఎంతో మందిని క్షోభ పెట్టి ఆ స్థాయికి వెళ్లారని విమర్శలు ఉన్నాయి.





## ఏసీబీ ఎక్కడ ఉందో

మధిర సర్కిల్ పరిధిలో కానిస్టేబుల్ స్థాయి వ్యక్తి కోట్ల ఆస్తులను సంపాదిస్తూ పోతుంటే ఏసీబీ ఎందుకు దృష్టిసారించలేక పోతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పోలీస్ నిఘా వ్యవస్థ సైతం ఈ వ్యవహారాన్ని చూసి చూడనట్లుగా వదిలేయడం వెనక ఆంతర్యం ఏమిటనే ప్రశ్నలు ఇక్కడ వ్యక్తమవుతున్నాయి. అక్రమ ఆస్తులు సంపాదించి ఉద్యోగులపై ఉక్కు పాదం మోపుతున్న ఏసీబీ ఇంత భారీగా ఆస్తులు వెనకేసుకుంటున్న వారిపై నిఘా పెట్టకపోవడం అనుమానాలకు తావిస్తోంది. తమ శాఖలో పనిచేసే ఉద్యోగుల పనితీరుపై నిఘా పెట్టి విభాగం సైతం పోలీస్ శాఖలో నిద్రావస్థను పాటిస్తుందా..? మధిర పోలీస్ సర్కిల్ పరిధిలో ఇదే తరహాలో మరికొందరు పోలీసులు ఆస్తులు కూడగట్టుకునే పనిపైనే ప్రత్యేకంగా దృష్టి సారించడం విశేషం. బినామీల మాటన భారీగా బరితెగింపు సంపాదనకు పాల్పడుతున్నారంటూ పోలీసులపై వస్తున్న ఆరోపణలపై ఆ శాఖ ఉన్నతాధికారులు ఏసీబీ అధికారులు దృష్టిసారిస్తే అనేక నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయి.